విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ఉపయోగించుకోవాలి

వీఎమ్మార్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్

విశాలాంధ్ర - విశాఖ: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రజలు ఉపయోగించుకోవాలని వీఎమ్మార్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ కోరారు. విశాఖ టర్నర్ చౌల్ట్రీలో జరుగుతున్న విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక ప్రదర్శనలో ఎన్నో రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పుస్తక ప్రియులకు ఇది మంచి అవకాశమని అభిప్రాయపడ్డారు. అనేక రకాల పుస్తకాలు ఒకేచోట అందుబాటులో ఉండడం పుస్తక ప్రదర్శనలోనే సాధ్యమని అన్నారు. పుస్తక ప్రదర్శనను నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, ఆచార్య వెలమల సిమ్మన్న, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ పీపీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని రామవరం పంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 121లో సుమారు 8 ఎకరాలు ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమణకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదు మేరకు గురువారం రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. స్మార్ట్ సిటీ పేరుతో కేటాయించిన భూములను ఇటీవల కొంతమంది తరచూ ఆక్రమణకు పాల్పడడంతో గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహశీల్దార్ పేర్ల శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించడం నేరమని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త: సీపీఐ

విశాలాంధ్ర - విశాఖ: అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు. పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే 1873 సెప్టెంబరు 24న తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని తెలిపారని అన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఒక ముఖ్యమైన వ్యక్తి అని కొనియాడారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని మహిళలకు, ముఖ్యంగా సమాజంలో వెనుకబడిన దళితులు, ఆదివాసీలకు విద్యను అందించేందుకు ఈ దంపతులకు విశేషంగా కృషి చేశారన్నారు. బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని, బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించారని, పూలే దంపతులు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసారని అన్నారు. 1890 నవంబరు 28 పూలే మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జీఎస్జె అత్యుత రావు, ఎస్కె రెహమాన్, ఎం.మన్మధరావు, సిఎస్ క్షేత్రపాల్ రెడ్డి, ఎస్.నాగభూషణం, ఏ.ఆదినారాయణ, ఎం.శ్రీనివాసరావు పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్‌లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర రెసిడెన్షియల్ కళాశాల, పాఠశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమా మోహిని మాట్లాడుతూ భారతదేశంలో మహిళాభ్యుదయానికి కృషి చేసిన సంఘ సంస్కర్తలలో జ్యోతిరావు పూలే ప్రముఖులని అన్నారు. జ్యోతిరావు పూలే నాడు సంఘంలో ఉన్న దురాచారాలను రూపుమాపటానికి అహర్నిశలు కృషి చేశారన్నారు.

తగరపువలస: జ్యోతిరావు పూలే 129వ వర్ధంతి సందర్భంగా గురువారం భీమిలి జీవీఎంసీ 3వ వార్డులో మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు భీమిలి క్యాంపు కార్యాలయంలో వైసీపీ జోన్ 1 బీసీ సెల్ అధ్యక్షులు కొండ్రు రామసూరప్పడు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు, కోలా చంద్రశేఖర్, 3వ వార్డు వైసీపీ నాయకులు శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వాసుపల్లి కొండబాబు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, వార్డ్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌పై అవగాహన అవసరం

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఆనందపురం: పర్యావరణ రహితమైన సౌర విద్యుత్‌పై అందరికీ అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఉదయం ఆనందపురం మండలం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా ప్రతి ఒక్క వినియోగదారునికి సోలార్ పవర్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం ద్వారా పొదుపు పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో యూనిట్ కరెంట్ రేటు పెరుగుతున్నందున, సౌరశక్తిని ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి విధానాలను అమలు చేస్తున్నాయని, దీని ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో భీమిలి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఆరు గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనందపురం, గంభీరం, చిప్పాడ, రెడ్డిపల్లి, వెల్లంకి, రాజుల తాళ్ళవలస గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా, భారంగా ఉన్న చార్జీలు తగ్గించడానికి ఈ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఇంటికి 1 కిలో వాట్, 2 కిలో వాట్, 3 కిలో వాట్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దీనిని ఒకసారి నెలకొల్పుకున్న తర్వాత విద్యుత్ వినియోగ ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ సమావేశంలో భీమిలి ఆర్డీఓ సంగీత్ మాధురి, విశాఖ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ జి.శ్యాంబాబు, తహశీల్దార్ శ్యాం ప్రసాద్, ఎంపీడీవో జానకి తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రికి అప్పన్న ప్రచార రథం

విశాలాంధ్ర - సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు ఆదేశాల మేరకు ఏఈఓ ఎన్.ఆనంద కుమార్ ఆధ్వర్యంలో టీవీ 5, హిందూధర్మం ఛానళ్ల రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించు ఆధ్యాత్మిక వేడుకకు ప్రచార రథం బయలుదేరి వెళ్లింది. ఇందులో భాగంగా శ్రీ శివపార్వతుల కళ్యాణం వేడుక అత్యంత వైభవంగా జరగనుంది. భక్తుల దర్శనార్థం విశాఖ సింహాచలం సింహాద్రి అప్పన్న ఉత్సవ మూర్తులతో కూడిన ప్రచార రథం రాజమండ్రికి బయలుదేరి వెళ్ళింది.

9 మంచినీటి బోర్లు మంజూరు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలోని సుమారు పది లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో 9 మంచినీరు బోర్లు మంజూరైనట్లు స్థానిక జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు తెలిపారు. మంచినీటి బోర్లను స్థానిక ఎంపీపీ కే.రాంబాబు చేతులు మీదుగా అనంతవరం పంచాయతీలో ప్రారంచారు. ఈ కార్యక్రమంలో జి.ఎర్రి బాబు, సత్యనారాయణ, బుచ్చిబాబు పాల్గొన్నారు.

పిల్లల దత్తత చట్టబద్ధంగా ఉండాలి

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: పిల్లలను అమ్మినా, కార్మికులుగా మార్చినా కఠిన చర్యలు తప్పవని, పిల్లలు కావలసినవారు దత్తత చట్టబద్ధంగా తీసుకోవాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమం శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. గురువారం ఉదయం స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్ నందు ఫోస్టర్ అడాప్షన్ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 27 శిశు గృహాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఈ శిశు గృహాలు అనాథలు, వదిలివేయబడిన, అప్పగించబడిన 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు రక్షణ, సంరక్షణను అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 27 శిశు గృహాలలో మొత్తం 108 మంది పిల్లలు ఆశ్రయం పొందుతున్నారని, గడచిన కాలంలో 473 మంది పిల్లలు స్వదేశీ దత్తతకు, 114 మంది పిల్లలు విదేశీ దత్తతకు ఇవ్వబడ్డారని తెలిపారు. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ 6 నుండి 18 సంవత్సరాల పిల్లలు మంచిగా, ఆర్థికంగా ఎదగడానికి ఫోస్టర్ అడాప్షన్ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. దత్తత తీసుకోవాలంటే ఎలాంటి పద్ధతిలో తీసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పించడంతో పాటు, ఫోస్టర్ అడాప్షన్‌పై గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 159 పిల్లలను అడాప్షన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ సిహెచ్.చిన్మయ దేవి, జాయింట్ డైరెక్టర్ విజయ, ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జయ దేవి, ఏపీఎస్పీటీసీఆర్ చైర్ పర్సన్ అప్పారావు, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ రాధా ఇతర అధికారులు పాల్గొన్నారు.

మధురవాడ జెడ్సీగా ఫణిరామ్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పీఎం పాలెం: జోన్ 2 మధురవాడ ఇన్‌చార్జ్ జోనల్ కమిషనర్‌గా ఫణి రామ్ జోనల్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. జోనల్ కమిషనర్ పి.సింహాచలం ఏసీబీ సోదాల్లో అక్రమాస్తుల సంపాదించి అరెస్టు కావడంతో ఖాళీగా ఉన్న జోనల్ కమిషనర్ పోస్టులో జీవీఎంసీలో డీసీఆర్‌గా, వివిధ జోనల్లో, ఇన్చార్జి కమిషనర్‌గా పనిచేసి అనుభవం కలిగిన ఫణి రాంను జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ నియమించారు.

వార్డు కార్యదర్శులు సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వహించాలి

- జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోగల వార్డు కార్యదర్శులు చేపడుతున్న విధుల నిర్వహణలో సమన్వయంతో సమిష్టి కృషితో భాద్యతగా విధులు నిర్వహించాలని విశాఖ నగర ప్రజలకు అందిస్తున్న సేవలలో చిత్తశుద్ధిని కనబరచాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ అభివృద్ధి, ప్రజల సమస్యలపై జోన్-4 సూర్యాబాగ్ సమావేశ మందిరంలో జోనల్ స్థాయి అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జోనల్ స్థాయిలో గల అన్ని విభాగాల్లో ఉన్న సమస్యలపై, అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా 4వ జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, సంబంధిత విభాగాధిపతులు కమిషనర్‌కు వివరించారు. 4వ జోన్ పరిధిలో 12 వార్డులలో 4,12,112 మంది ప్రజలు 18.88 స్క్వేర్ కిలోమీటర్ల గల ప్రాంతంలో నివసిస్తున్నారని, అందులో 48,120 నివాసాలు ఉన్నాయని, వారికి నిత్యం పరిశుభ్రమైన తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జోన్-4 పరిధిలో 167.26 మీటర్లు గల విస్తీర్ణంలో 128 రోడ్లు అభివృద్ధి చేయబడినవని, 691 పాట్ హోల్స్ పూర్తి చేయగా మిగిలినవి వెంటనే పూర్తి చేయాలని, వర్షాలకు గెడ్డలు పొంగిపొర్లకుండా పూడికలను ఎప్పటికప్పుడు తొలగించి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. 17 పార్కులను, 6 స్మశాన వాటికలను, 56 కమ్యూనిటీ హాల్స్ అభివృద్ధి చేయడమైనదన్నారు. జోన్-4 పరిధిలో ఉన్న సుమారు 8,256 వీధిలైట్లు, 139 సోలార్ లైట్‌లు వున్నాయని వాటిని నిత్యం శతశాతం వెలిగేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాదరాజుకు కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్.సోమన్నారాయణ, ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస్, యు.సి.డి. ప్రాజెక్టు డైరెక్టర్ పిఎం సత్య వేణి, సి.పి. మీనా కుమారి, డిసిపి హరి దాస్, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, మురళి కృష్ణ, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కృష్ణం రాజు, ఏపిడీ పద్మావతి, డిఇఇ వెంకటేశ్వరరావు, ఏసీపీ ఝాన్సీ లక్ష్మి పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ఐటీలో వ్యాయామశాల ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో సొంత్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం వ్యాయామ శాల ప్రారంభించారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎన్.ప్రసాద్ రాజు ప్రారంభించి అనంతరం మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు మానసిక, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వ్యాయామం తప్పనిసరి అన్నారు. ఒక సాంకేతిక కళాశాలలో పూర్తి స్థాయి వ్యాయామశాల నెలకొల్పటం ఈ రీజియన్‌లోనే మొదటిసారి అని, ఇది డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌కి మరింత బలాన్ని చేకూర్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎన్. కనక రాజు, మేనేజ్మెంట్ మెంబర్ ఎన్. కృష్ణం రాజు, చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్ డా.సుబ్బరాజు, ప్రిన్సిపాల్ డా. ఎస్.శంభు ప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ స్టాఫ్ ఢిల్లీశ్వరరావు, కోటేశ్వరరావు ఇతర విభాగదిపతులు పాల్గొన్నారు.

97వ వార్డులో ఎమ్మెల్యే పంచకర్ల పర్యటన

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 97వ వార్డులో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గురువారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. సుజాతనగర్, గిరిప్రసాద్ నగర్ - 1, టీచర్స్ లేఔట్, డాక్ యార్డ్ లేఔట్ పరిసర ప్రాంతాలలో స్థానిక కార్పొరేటర్ వసంత శంకర్రావు, జోనల్ కమిషనర్ హైమావతి, జీవీఎంసీ జోన్ 8 అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారఅ. పర్యటించిన ఎమ్మెల్యే స్థానికంగా నివసిస్తున్న ప్రజల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో 97వ వార్డు టీడీపీ సీనియర్ నాయకులు సేనాపతి శంకర్రావు, వార్డు జనసేన అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్, తైనాల మహేష్, అర్జున చౌదరి, డిబిఎల్ నాయుడు, జగన్మోహన్ పాత్రుడు, ఎస్.రమేష్, ముమ్మన సతీష్, లక్కీ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కొండవాలు ప్రాంతంలో గణబాబు పర్యటన

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 60వ వార్డు శాంతినగర్ కొండవాలు ప్రాంతంలో గురువారం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిటైనింగ్ వాల్ మెట్లు మార్గం, నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్క లక్ష్మణరావు, మాత శ్రీను, ఎస్సీ సెల్ ఏడు వార్డుల అధికార ప్రతినిధి జోజ్ బాబు, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సేవకు మారుపేరు వానపల్లి రవికుమార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సేవలకు మారుపేరుగా వానపల్లి రవికుమార్ నిలుస్తారని వీఎమ్మార్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. గురువారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన దివంగత నేత వానపల్లి రవికుమార్ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా సీనియర్ నాయకుడుగా, సేవకుడిగా విశాఖ ప్రజలకు అనేక సేవలను అందించారన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, యువత వానపల్లి రవికుమార్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సాధికార రాష్ట్ర పద్మశాలి కమిటీ సభ్యులు వానపల్లి సత్య, టీడీపీ పద్మశాలి జిల్లా కన్వీనర్ పప్పు రాజారావు, మాజీ రజక కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, కోటా నరేష్ అనుసూరి మధు, నాయకులు బడిగింటి నీలకంఠం, డొకర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - భీమిలి: టీడీపీ ఆవిర్భావం నుండి ఎన్నడూ లేనివిధంగా ఈసారి సభ్యత్వాల నమోదుకు యువత, మహిళలు అత్యధికంగా స్పందిస్తున్నారని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్లో ముమ్మరంగా సభ్యత్వాల నమోదు గంటా నూకరాజు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గురువారం బోయవీధి, ఎగువపేట, నేరెళ్లవలస కోలనీలో సభ్యత్వాల నమోదు ప్రక్రియ మొదలుపెట్టారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాలు నమోదు కావాలని అన్నారో.. ఆరోజు నుండి సభ్యత్వాల నమోదుకు యువత, మహిళలు అత్యధికంగా ముందుకు వచ్చి చేయించుకుంటున్నారని, ఈ పరిణామం గత వైసీపీ ప్రభుత్వంలో పడిన బాధలు, ఈ కూటమి ప్రభుత్వం మీద ఉండే నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైడిపల్లి నర్సింగరావు, మట్టా కొండ, మూగి రాజు, కిరణ్, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు వైసిపి నేతలు ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా బి.సి విభాగం అధ్యక్షులు సకలాభక్తుల ప్రసాదరావు నిర్వహణలో గ్రీన్ పార్క్ హోటల్ జంక్షన్ లో గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, గుడివాడ అమర్నాథ్ జ్యోతిరావు పూలేకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి హరి వెంకట కుమారి, మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, డిప్యూటీ మేయర్ సతీష్ కుమార్, రాష్ట్ర అనుబంధం విభాగం అధ్యక్షులు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చందర్, సుజాత నూకరాజు, పార్టీ ముఖ్య నాయకులు తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, జహీర్ అహ్మద్, కొండ రాజీవ్ గాంధీ, మొల్లి అప్పారావు, పేడాడ రమణి కుమారి, పల్లా చిన్న తల్లి, నడింపల్లి కృష్ణంరాజు, రామన్న పాత్రుడు, అల్లంపల్లి రాజా బాబు, బోని శివరామకృష్ణ, కార్పొరేటర్లు బిపిన్ కుమార్ జై, పివి సురేష్, గుండపు నాగేశ్వరరావు, బల్లా లక్ష్మణ్, రెయ్యా వెంకట్ రమణ, శశికళ, లావణ్య కృష్ణారావు, కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, నాయకులు జీలకర్ర నాగేంద్ర, తుళ్ళి చంద్రశేఖర్, దేవరకొండ మార్కండేయులు, బాబు ఆనంద్, లింగం శ్రీను, పీవీ నారాయణ, కనక రెడ్డి, మూగి శ్రీనివాస్, బి.పద్మావతి, మంచాన మల్లేశ్వరి, వెంకట్రావు, సనపల్ రవీందర్ బాబు, రాయపూర్ అనిల్ కుమార్, పీతల వాసు, బెవర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల శుద్ధికి సాంకేతికత అవసరం

విశాలాంధ్ర - మధురవాడ: వ్యర్థాలను శుద్ధి చేసి తిరిగి వినియోగించే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేయాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్, ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎయిర్ అండ్ వాటర్ సంస్థ సంయుక్తంగా వ్యర్థాల నిర్వహణ - సర్క్యులర్ ఎకానమిపై నిర్వహిస్తున్న 14వ అంతర్జాతీయ సదస్సులో నిపుణులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంతరణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ వ్యర్థాల నుంచి సంపదను సృష్టించే సర్క్యులర్ ఎకానమి విధానంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయన్నారు. విశాఖ వంటి నగరాలలో పట్టణ వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్, భవన నిర్మాణ వ్యర్థాలు ప్రధాన సమస్యగా మారాయన్నారు. తీర ప్రాంతాలలో సముద్ర జలాలు కలుషితం అయి మత్స్య దిగుబడులు తగ్గుతున్నట్లు మత్స్యకారుల నుంచి ఫిర్యాదులు అందుతున్నా యన్నారు. కార్యక్రమంలో భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం టెక్నాలజి, ట్రాన్స్‌లేషన్, ఇన్నోవేషన్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ పి.కృష్ణకాంత్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, సదస్సు ఛైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె ఘోష్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, ఈజిప్టు నేషనల్ రీసెర్చి సెంటర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ షర్నేకమెల్ అమీన్ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT VISAKHAPATNAM

E.A.46/2024 IN E.P.106/2020 IN O.S.776/2019

Between:-Sri Ramireddy Sai Kumar (Died) & 3 Others Petitioners/Dhrs
And:-Mohd. Shahnawaaz (Died) & 3 Others...
Respondents/Jdrs

NOTICE OF APPEARANCE

To
the Jdrs Nos.2 to 4:-
2. Mohd. Farjanavaai W/o. Late Shah nawaaz, Muslim, aged about 58 years, Residing at D.No.49-44-28, Plot No.C3, 3rd Floor, S.S. Towers, Akkayyapalem, Visakhapatnam-16.
3. Mohd. Shazil Nawaz, S/o. Late Shahnawaaz, Muslim, aged about 30 years, Residing at Residing at D.No.49-44-28, Plot No.C3, 3rd Floor, S.S. Towers, Akkayyapalem, Visakhapatnam-530016.
4. Mohd. Yonex Taj, S/o. Late Shahnawaaz, Muslim, aged about 27 years, Residing at D.No.49-44-28, Plot No.C3, 3rd Floor, S.S.Towers, Akkayyapalem, Visakhapatnam - 530016.

This is to inform all of you that the above named petition is filed by the Dhrs for impleadment of legal heirs under Section. 50 of cpc., being you are all legal heirs of deceased 1st Jdr i.e., Md. Shahna waaz, despite sending notices to the above addresses, but could not served on all of you. Hence Honourable Court ordered for substitute service of notice on all of you, and ordered for this publication, posted to 11-12-2024 for all your personal appearance or through your advocate at 10:30 A.M., before the Honourable Court, in the above matter, failing which, the petition/matter will be decided on merits in your absence.

(BY THE ORDER OF THE ABOVE HONOURABLE COURT)
(K. Srinivasa Rao, Advocate, D.No.10-7-60, Ramanagar, Visakhapatnam-02

నేడు జోన్ 3, 5, 8లలో
29న తాగునీటికి అంతరాయం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో రైవాడ మంచినీటి సరఫరా పథకం ద్వారా నరవ నుండి టి.ఎస్.ఆర్ కు వచ్చు మంచి నీటి సరఫరా జరుగు ప్రధాన 800 ఎం.ఎం. పైపులైను బిర్లా జంక్షన్ కూడలి నందు లీక్ అయినందున లీకేజీను అరికట్టుటకు మరమ్మతులు చేపడుతున్నందున జోన్ 3, 5, 8 గల ప్రాంతాలలో 29వ తేదీ శుక్రవారం ఉ.10.00 ల నుండి సా.4.00 ల వరకు తాగునీటి అంతరాయం కలుగుతుందని నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి గురువారం తెలిపారు. జోన్-3 పరిధిలో గల డాక్టర్స్ కాలనీ, ఏ.పి.ఎస్.ఇ.బి కాలనీ, ఎం.ఎం.టి.సి కాలనీ, అంబేద్కర్ కాలనీ, ఇందిరాగాంధీ బొమ్మ లైన్, చైతన్య నగర్, కనకమ్మ టెంపుల్ ఏరియా, కెప్టెన్ లైన్స్, గాంధీ నగర్ ఏరియా, శారదా స్కూల్ లైన్, ఓల్డ్ కోపరేటివ్ బ్యాంకు లైన్, క్రాంతి నగర్, ఎన్.హెచ్-16 రోడ్డు ఏరియా, రామకృష్ణ నగర్, 80 ఫీట్ రోడ్ ఏరియా, ఎన్.జి.జి.ఓ.ఎస్ కాలనీ, చిన్నూరు, మంగళవీధి, లలిత నగర్ మొదలగు ఏరియాలు, జోన్-5 పరిధిలో గల మర్రిపాలెం, జ్యోతినగర్, మహారాణిపేట, బాపూజీ నగర్, మాధవధార వుడా లే అవుట్, మాధవధార, కళింగనగర్, ఎన్.జి.జి.ఓ.ఎస్ కాలనీ, పట్టాభి రెడ్డి తోట, సూర్య నగర్, సిద్ధార్థనగర్, తుమ్మడిపాలెం, సుభాష్ నగర్, భవాని గార్డెన్, కస్తూరి నగర్-1, శాంతినగర్-1,2, సంజీవయ్య నగర్ హిల్ ఏరియా, బాపూజీ నగర్-1,2, అంబేద్కర్ ఎస్టేట్, సురేష్ రామ్ నగర్, పెద్దకొతూరు హిల్ ఏరియా, డౌన్ ఏరియా, రాజీ ఎస్టేట్ డౌన్ ఏరియా, తిక్కవానిపాలెం, జయప్రకాష్ నగర్, కప్పరాడ-1,2, ఇందిరానగర్-4,5, మహాత్మాగాంధీ నగర్, జవహర్ లాల్ నగర్, ఏ.ఎస్.ఆర్ నగర్, శ్రీనివాస నగర్, పోలీస్ క్వార్టర్స్, పలనాటి కాలనీ, గోకుల్ నగర్, గొల్ల కంచరపాలెం, దుర్గ నగర్, శ్రీనివాస నగర్, నందగిరి నగర్, చెక్కుడు రాయ బిల్డింగు ఏరియా, %ఁ% దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం మరియు 24/7 వాటర్ సప్లై ఏరియాలు మొదలగు ఏరియాలు, జోన్-8 పరిధిలో గల శ్రీరామనగర్, శ్రీనుబాబు నగర్, అజంత పార్కు, టైలర్స్ కాలనీ, ఉడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్.ఆర్.వి.పురం రజక కాలనీ మొదలగు ఏరియాలలో నీటి సరఫరా ఉండదన్నారు. కావున తాగునీటి సరఫరాకు కలుగు అంతరాయానికి చింతిస్తూ జీవీఎంసీ కమిషనర్ తరఫున నగర ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనదని పర్యవేక్షక ఇంజనీరు తెలిపారు. నవంబరు 30 శనివారం యధావిధిగా నీటి సరఫరాను పునరుద్ధరించి సరఫరా చేయబడునని ఆయన తెలిపారు.

గుడిలోవ రంగనాథ స్వామి దేవస్థానం వద్ద
తాండవిస్తున్న అపారిశుధ్యం

విశాలాంధ్ర - ఆనందపురం: అతిపురాతన ఆలయాల్లో ఆనందపురం గుడిలోవ శ్రీ రంగనాథ స్వామి దేవాలయం ఒకటి, పూర్వకాలంలో దేవతలు ఇక్కడ సంచరించే వారిని పూర్వీకులు చెబుతుండేవారని భక్తులు తెలిపేవారు. అలాంటి పవిత్రమైన దేవాలయంలో చెత్తాచెదారం, దుర్గంధం దుర్వాసనతో దర్శనమిస్తుందని భక్తులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని దేవాలయం వద్ద అపారిశుధ్యం పెరిగిపోయిందని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఎంతో పవిత్రమైన రంగనాథ స్వామి ఆలయము వద్ద సరైన పారిశుద్ధ్య పనులు చేపట్టక అధ్వానంగా పరిసరాలు తయారయ్యాయని జనసేన పార్టీ విశాఖ జిల్లా రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీను అన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు ప్లాస్టిక్ వ్యర్థాలను పరిసరాలను వదిలివేయడంతో అధ్వానంగా తయారైందన్నారు. వేల సంఖ్యలో భక్తులతో కిటకిటలాడుతున్న ఈ ఆలయం వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలని ఆలయ అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
పోస్ట్ కార్డు ఉద్యమం

విశాలాంధ్ర - పెందుర్తి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రక్షించుకోవడానికి పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టినట్లు ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ రమణమూర్తి తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ ఆధ్వర్యంలో పెందుర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్ట్ కార్డు ఉద్యమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వెనక్కు తీసుకోవాలని, తక్షణం పది వేల కోట్ల రూపాయల సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందివ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని, ఉత్తరాంధ్రలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేసారు. ప్రతి ఇంటి నుంచి ఒక పోస్టు కార్డును ప్రధాని నరేంద్ర మోడీకి పంపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జనవరి 27 నాటికి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటం 4 ఏళ్ళు పూర్తి చేసుకున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబిస్తూ ప్రైవేటీకరణ చేయడానికి సన్నాహాలు చేస్తుందని విమర్శించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ నిర్వహించనున్న ప్రజా నిరసన భేరీని లక్ష మందితో చేపట్టడానికి ప్రజలందరూ సంసిద్ధం కావాలని ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

స్మార్ట్ సిటీ ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షించారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కలెక్టర్ ఛాంబర్లో గురువారం సాయంత్రం సమావేశమయ్యారు. భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. నూతనంగా చేపట్టాల్సిన పనులపై తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ నగర సుందరీకరణ, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ప్రజా ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకొని నూతన పనులు చేపట్టాలని అభిప్రాయపడ్డారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ కొంతకాలం క్రితం జరిగిన సమావేశపు ముఖ్యాంశాలను కంపెనీ సెక్రటరీ, సి.ఎఫ్.ఓ. బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ముందు ఉంచగా ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో కంపెనీ సెక్రటరీ అజెండా అంశాలను చదివి వినిపించారు. కొన్ని అంశాలను యథావిధిగా ఆమోదించిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్.. కొన్ని అంశాల్లో మార్పులు చెప్పారు. నగరంలో ముఖ్య కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ, తాగునీటి సదుపాయం మెరుగుదల, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి కార్యకలాపాలను వేగవంతం చేయాలని బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ అభిప్రాయపడ్డారు. ఆమోదం మేరకు నూతన పనులను చేపట్టాలని, నిర్ణీత కాలంలో జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల మేరకు ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. సమావేశంలో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ కంపెనీ సెక్రటరీ కుసుమాంబ, సి.ఎఫ్.ఓ. ఆనంద్, జీవీఎంసీ ఎస్.ఈ. శివప్రసాద్ రాజు, ఏడీసీ వర్మ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభుని దీపోత్సవానికి పక్కా ఏర్పాట్లు

ఏసీపీ అప్పలరాజు

విశాలాంధ్ర - పద్మనాభం: అనంత పద్మనాభ స్వామి దీపోత్సవానికి పక్కా ఏర్పాట్లు చేశామని ఏసీపీ అప్పలరాజు అన్నారు. పద్మనాభంలో జరగబోయే అనంత పద్మనాభ స్వామి దీపోత్సవం సందర్భంగా పాటించవలసిన తగు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గత వారం రోజుల నుంచి అన్ని విభాగాల అధికారులకు పలు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 600 మందిని లా అండ్ ఆర్డర్ ప్రకారం ట్రాఫిక్ పరంగా గాని, క్రైమ్ పరంగా గాని, అందరిని కూడా డ్రా చేయడం జరుగుతుందని దాని పరంగా ఏసీపీ స్థాయి నుంచి 4, ఇన్స్పెక్టర్లు 15, ఎస్ఐలు 40 మంది మిగతా స్టాఫ్ 500 వరకు వస్తున్నారన్నారు. నీళ్ల కుండీలు, మహరాజుపేట జంక్షన్, చిన్నాపురం ఈ మూడు వైపుల నుంచి వచ్చేవారు మోటార్ సైకిల్స్, ఆటోలు, బస్సుల్లో వచ్చే వారికి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలు ఉండవని ఒంటిగంట తరువాత వచ్చే వాహనాలు రానివ్వమని ఆయన అన్నారు. హెల్త్ వరంగా 2 అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపులు, సెక్యూరిటీ పరంగా సిసి కెమెరాలు, డ్రోన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎటువంటి దొంగతనాలు జరగకుండా క్రైమ్ టీంని సి.పి ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సాయి, ఎస్సై పి.పాపారావు, దేవస్థానం ఈవో నానాజీ, ఎమ్మార్వో కె.ఆనందరావు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ డేను విజయవంతం చేయాలి

జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఏ.సోమేశ్వరరావు

విశాలాంధ్ర - భీమిలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 7వ తేదీన చేపట్టబోతున్న మెగా పేరెంట్స్ డే ను ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా విజయవంతం చేయాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఏ.సోమేశ్వరరావు అన్నారు. భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారిణి 1 ఎం. శివరాణి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఏ.సోమేశ్వరరావు మాట్లాడుతూ ఆరోజున తల్లిదండ్రులను పాఠశాలకు రప్పించి విద్యార్థుల సామర్థ్యాలతో పాటు విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రుల సమక్షంలో అందజేయాలని కోరారు. తల్లిదండ్రులకు రంగోలీ, టగ్ ఆఫ్ వార్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించాలని తెలిపారు. వివిధ రంగాలలో ఉన్న నాయకులను, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులను, స్థానికులను, విద్యావేత్తలను, దాతలను, పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రతి ఒక్కరిని ఆహ్వానించి స్వాగతం పలకాలని తెలిపారు. చదువుతోపాటు వివిధ రంగాలలో నైపుణ్యం పొందేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. మెగా పేరెంట్స్ డే నోడల్ అధికారి, ఎంపీడీవో హనుమంతరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బాధ్యతతో మెగా పేరెంట్స్ డే ను కర్తవ్య నిర్వహణతో చేపట్టాలన్నారు. అవసరమైతే ఉపాధ్యాయులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు చేయించే బాధ్యతను చేపడుతామన్నారు. ఎంఈఓ1 శివరాణి మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఏ.సోమేశ్వరరావు, ఎంపీడీవో హనుమంతరావు తన సహ ఎంఈఓ జయప్రద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని కోరారు. ప్రతి విద్యార్థి అపార్ ఐడి నెంబర్ చాలా ముఖ్యమైనదని తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్ కి వెళ్లి తక్షణమే ఆధార్ అప్డేట్ చేయించుకుని అపార్ పూర్తి చేయించాలని కోరారు. ఎంఈఓ 2 జయప్రద మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థి కూడా పాఠశాల బయట ఉండకూడదని అందరూ పాఠశాలల్లోనే ఉండాలని బడిబయట పిల్లలను బడిలో చేర్పించే ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆధార్ సెంటర్లో ఆధార్ అప్డేట్ మరియు పుట్టిన తేదీ, విద్యార్థి పేరు తదితర తప్పులను సరిదిద్ది అపార్ కు సహకరించాలని కోరారు. మెగా పేరెంట్స్ డే విజయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

భారత్‌లో మొట్టమొదటి
'లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్' ప్రారంభం

విశాలాంధ్ర -విశాఖపట్నం: క్యాన్సర్ కేర్‌లో అగ్రగామిగా ఉన్న అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం కోసం భారత్‌లో మొట్టమొదటి 'లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్'ను ప్రారంభించింది. ఈ ముందడుగు ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను ఎదుర్కోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్ (విశాఖపట్నం) సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజీ డాక్టర్ కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది భారతదేశంలో మొత్తం క్యాన్సర్లలో 5.9 శాతం, క్యాన్సర్ సంబంధిత మరణాలలో 8.1 శాతంగా ఉందన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే మెరుగైన చికిత్సకు అవకాశం ఉంటుందన్నారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ (ఐఏఆర్సీ) తయారు చేసిన గ్లోబోకాన్ 2020 నివేదిక ప్రకారం.. ఊపిరితిత్తుల క్యాన్సర్ 2020లో దాదాపు 1.8 మిలియన్ల మరణాలతో (18 శాతం) క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణంగా ఉందన్నారు. లంగ్‌లైఫ్ స్క్రీనింగ్ ప్రోగ్రాం ముఖ్యంగా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ ప్రోగ్రాంకు 50 నుంచి 80 ఏళ్ల వయస్సు, ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలు ఉండటం, లేకపోవడం, ధూమపానం అలవాటు ఎక్కువగా ఉండడం, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్న చరిత్ర కుటుంబంలో కలిగి ఉండటం అన్నారు. తక్కువ డోసు కంప్యూటెడ్ టోమోగ్రఫీ ద్వారా మొదటి విడత స్క్రీనింగ్ చేసి, లంగ్ క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించవచ్చన్నారు. తద్వారా జీవిత కాలాన్ని గణనీయంగా పెంచవచ్చన్నారు. అయినా, సుమారు 80 శాతం ప్రమాదంలో ఉన్న వ్యక్తులు తమ వైద్యులతో స్క్రీనింగ్ గురించి చర్చించడం లేదని అధ్యయనాలు చెబుతున్నాయని తెలిపారు. అధిక ప్రమాదం ఉన్న వ్యక్తులలో అవగాహన పెంపొందించడం, వైద్యులతో ఆచరణాత్మక సంభాషణ కీలకమన్నారు. ఇది లంగ్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేందుకు ప్రాణాలను రక్షించేందుకే తోడ్పడుతుందని తెలిపారు. సమావేశంలో డాక్టర్ అవల రవిచరణ, అపోలో క్యాన్సర్ సెంటర్ (విశాఖపట్నం) మెడికల్ ఆంకాలజీ హేమాటో ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ ప్రదీప్ వెంట్రపాటి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్
నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం: ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ నగరంలో తమ నూతన శాఖను ఏర్పాటు చేసింది. నరసత్య ట్రేడ్ సెంటర్ లోని ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ శాఖను ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ నవీన్ చంద్ర ఝా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భీమా పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మరియు ఈ ప్రాంతంలో పెరుగుతున్న కస్టమర్ల అవసరాలను తీర్చాలనే కంపెనీ లక్ష్యంలో ఈ విస్తరణ ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు. ఈ కొత్త శాఖ ఆరోగ్యం, మోటారు, ప్రయాణం, ఇల్లు వాణిజ్య బీమాతో సహా సాధారణ భీమా ఉత్పత్తుల యొక్క సమగ్ర శ్రేణిని అందిస్తుందన్నారు. అధునాతన డిజిటల్ సొల్యూషన్స్ పరిజ్ఞానం ఉన్న నిపుణుల బృందం మద్దతుతో సౌకర్యవంతమైన మరియు వినియోగదారు స్నేహపూర్వక అనుభవాన్ని అందించడానికి ఈ ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ సదుపాయం రూపొందించబడిందన్నారు.

ది రాయల్ ఎన్‌ఫీల్డ్ గోవన్ క్లాసిక్ 350 విడుదల

విశాలాంధ్ర - విశాఖపట్నం: మిడ్-సైకిల్ మోటార్‌సైకిల్ విభాగంలో (250-750%ఎం%) గ్లోబల్ లీడర్ అయిన రాయల్ ఎన్‌ఫీల్డ్, ఏడవ దశాబ్దం, 80లలో ఐకానిక్ గోవా మోటో-కల్చర్ నుంచి పొందిన ప్రేరణతో, గోవన్ క్లాసిక్ 350ని విడుదల చేసింది. బొబ్బర్ నుంచి పొందిన స్ఫూర్తితో తయారైన మోటారుసైకిల్‌గా, సంప్రదాయానికి అతీతంగా, స్వేచ్ఛాయుతమైన జీవనశైలిని జరుపుకుంటోంది. గోవన్ క్లాసిక్ 350 అనేది భారతదేశపు ప్రత్యేకమైన గోవా మోటో-కల్చర్‌ను రూపొందించిన స్వీయ-వ్యక్తీకరణ కాలిడోస్కోప్‌కు అనుకరణ. ఇది ఏడవ దశకం నుంచి ఎనిమిదవ దశకాలలో గోవాలో ఉద్భవించిన ఫ్రీవీలింగ్ కౌంటర్ కల్చర్ ఫోర్ ట్రోక్, ఎండలో మెరిసిపోయే హిప్పీ యంత్రం అని కొత్త గోవన్ క్లాసిక్ 350 గురించి ఐషర్ మోటార్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ లాల్ చెప్పారు.